# * ఆహ్వానం *

"కిశోర్"

వసంతం తొంగిచూస్తోంది. తొలకరి వానలతో పాటు కోయిలమ్మకూడా విడిదిచేసింది. బంగారు వెన్నెలరాత్రి సింగారించుకున్న బీనమ్మ పూలవాసన పసికట్టి హేమవల్లికలను పరీక్షిస్తోంది. ఆకుపచ్చటి ఆకుల్లో రక్షక వర్ణంలోవున్న సంపెంగపూలు— చక్కగా విచ్చుకుని కమ్మటివాసన వేయటమేగానీ, ఏదళంక్రింద దాగుందో తెలియకుండావుంది. ఆకు ఆకుని రెమ్మరెమ్మని పట్టి విడుస్తోందిబీన. చక్కగా విచ్చుకుని వాసనమాత్రం గుబాళిస్తోంది కానీ కుసుమ యెక్కడో తెలియటంలేదు. విసిగి వేసారింది.

తోటచివఱ మారేడుకొమ్మ మీద కోయిల-బీనాని వెక్కరిస్తోంది. నాకుమాత్రం చేతకాదా అని బీనాకూడా మారుపల్కింది. కోయిలమ్మకి కోపం జాస్తి. మళ్లీ గట్టిగా అరచింది. అరగంటనుంచి వాదోపవాదాలు. ఎడతెగని గంగాస్రవంతి ధోరణి లావుంది.

పగలస్తమాను గుమాస్తాగిరిలో మునిగితేల్తు, ప్రభుత్వంవారి గుఱ్ఱపుసవారీలకు తలవగ్గి వునూరంటు యింటికిచేరాడు మురళీ. బీనా...బీనా...అని మృదువుగా పిల్చాడు. సరాసరి వంట యింట్లోకూడా వచ్చాడు. బీనాలేదు ఎవరూలేరూ. దొడ్లో మాత్రం ఎవరో కోయిలతో సంభాషిస్తున్నట్లు చూచి— మెట్లుదిగి సంపంగి గుబుర్ల వెనక్కివచ్చాడు. సరిగ్గా పంచమ సృతిలో హేళనగీతాలు మధుర వాగులల్లే వినిపిస్తున్నవి.

"ఎవరు?

"నేను బీనా"

"నేనంటే?"

"నీ మురళి."

"ఓహో! శ్రీ వారా?"

"ఔను."

"ఏమండీ! యింతత్వరగా వచ్చేరేం? ఏరోజు కూడా తొమ్మిది గంటలు వినిపించందీ మీసీటు— కదల నివ్వదుగదా! ఈవేళ ఏడయ్యేసరికి వచ్చారంటే ఎంత విశేషం!"

"కారణం లేకపోలేదు బీనా! ఈరోజు భలే విచిత్రం జరిగింది"

"ఏమిటిది?"

"మధ్యాహ్నం పోస్టులో ఒక చక్కటి వుత్తరం వచ్చింది. శుభలేఖలావుంది చూడ్డానికి. ఆ కవరు విప్పేసరికి చక్కటి సంపెంగవాసన గుబాళిస్తోంది. అది యిన్విటేషను. పెండ్లికి ఆహ్వానమేమోననుకున్నాను. కానీ "స్వర్గసీమ"కి రమ్మనమని. ఎవరు పంపించారో తెలీదు. ఇదుగోచూడు"

"అబ్బ! ఆర్టుపేపరుకంటే అందంగావుందే!

"శ్రీ శ్రీ బీనా మురళీలకు...నూతన దంపతులకు హృదయ పూర్వక ఆహ్వానాలు క్షమించండి, నేనెవరో వూహించగలరా?

ప్రయత్నించి హాల్లో మీటవుతాను. తప్పక వస్తారుకదూ!"

"ఎవరండీ? ఈదస్తూరిని పోల్చగలరా?"

"తెలియటంలేదు బీనా. హాల్లో చూద్దాంలే ఆయన్ని. బహుశా పార్థసారథేఐవుండొచ్చు. వాడి దస్తూరి అలాలేదే! అయినా అక్కడ చూచుకుందాంలే! ముందు తయార్ గా! టైమైంది. టాయ్ లెట్, గీ య్ లె ట్ పెట్టుకోకు టైంలేదు. సింపిల్ గా వచ్చేయి."

"సరే పదండి. నేనూ తయార్" మబ్బులో చంద్రుడు విషపు నవ్వువొలికిస్తున్నాడు. కోయిల ఎక్కడికో వెళ్ళిపోయింది. ఎదురింటి రేడియోలో

సూరిబాబు గొంతెత్తిపాడేస్తున్నాడు ఎవరినో పోదార్చుతూ.

సినిమాహాలు. బుక్కింగు క్లోజ్ చేశారు. జట్కాదిగారు మురళీ ఔర్ బీనా గేటులోనుంచీ లోపలికిపోవాలి. ఆసంతకం ఎవరిదో ఎవరకీ తెలీదు. ద్వారపాలకులు అడ్డుపట్టారు. అట్లాంటి కాంప్లి మెంటరీలు మాకులేనే లేవన్నారు. సడెన్ గా కౌం టర్ ఫీట్ కరెన్సీ జ్ఞాపకం వుచ్చింది మురళికి.

......పోనీ టికెట్లు కొందామా! బుక్కింగ్ లేదు. అరె! ఎంత మోసం! నిరాశ. విచారంగా, వచ్చిన బండినే మళ్ళీ మట్లాడారు.

సందులన్నీ తిరిగి బరువుగా చేరారు. తీరా యింటికి వెళ్ళేసరికి తలుపుతీసేవుంది. అరే! తాళం వెయ్యలేదా? అన్నాడు బీనాని. అయ్యో వేశానండి. అంది అమాయకంగా. త్వరత్వరగా యింట్లో ప్రవే సించి బీరువా తెరిచారు. యింకేముందీ! బంగారు సొమ్ములమాటలేదు. నెలరోజుల క్రితం అత్తవారి చ్చిన కట్నంమాట. అయ్యో! ఇంకేముందీ! అక్కడ మరొక కవరు అందంగావుంది. దానిలో వుత్తరం లేదుకాని పైనమాత్రమే—"నేనెవరో వూహించ గలరా?" అని వుంది.

———

ఎలక్ట్రీషియన్ తన అసిస్టెంటుని పిలిచి 'ఏయ్' ఆరెండు తీగెలలోనూ యేదో ఒకదానిని ముట్టుకో!"

అసిస్టెంటు ముట్టుకున్నాడు.

'ఎలా ఉంది? చెయ్యి లాగుతోందా?'

'లేదు'

"సరే—నాకా రెండింట్లోనూ యేతీగ యేదో తెలియలేదు. నువ్వు రెండోతీగను ముట్టుకోకుస్కి- చచ్చిపోతావ్' అన్నాడు ఎలక్ట్రీషియన్.

* * *

సైన్సుమేష్టారు ఆమ్లముల గురించి చెబుతూ 'ఈ ఏసిడ్‌లో రూపాయి నాణాన్ని పారేస్తు న్నాను. అది కరుగుతుందా? కరగదా చెప్పండి' అని ప్రశ్నించాడు.

'కరగదండీ మేష్టారు' అన్నాడొక విద్యార్థి.

'ఎందుకు కరగదో కారణాలు చెప్పు,'

'నిజంగా అది కరిగిపోతుందంటే మీరు రూపాయి నాణాన్ని అందులో వెయ్యనేవెయ్యరు' అన్నాడు.





దేశస్వాతంత్ర్య సిద్ధియే
వీరుని దీక్షా కంకణము
బల పరాక్రమ వీర్య తేజోసంపన్నత్వ
మునకు దివ్య రసాయనము.
పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతము
ఆయుర్వేదాశ్రమము
త్యాగరాయనగర్ :: మద్రాస్